# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 362 శుక్రవారం | 30 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




8లో..

## హాస్టళ్లు మారేనా..

ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనా..?

కలెక్టర్ వసతి గృహాల తనిఖీతో హల్ చల్



క్లబ్ కహానీ.. 3

వివరాలు 2లో..

# అంతా మోసం

వరంగల్ క్లబ్.. ఇప్పుడు ఓరుగల్లు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ క్లబ్ ఎంతో కాలంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఆదర్శంగా నిలిచినా.. ఇటీవల క్లబ్ వ్యవహారాలు వివాదాస్పదంగా మారాయి. అక్రమంగా సభ్యత్వాలే కాదు రూముల అద్దె, స్విమ్మింగ్ ఫూల్, బార్ వ్యవహారాల్లో ఎవరికి వారు అందిన కాడికి దండుకున్నారు. వీటి ద్వారా వచ్చిన డబ్బులను రికార్డుల్లో ఎక్కడా నమోదు చేయకుండా మెయింటైన్ చేశారు. గతంలో క్లబ్ మేనేజర్‌గా పనిచేసిన గోపాల్ రెడ్డి, ఈసీ మెంబర్ రాజిరెడ్డి, ఆఫీస్ క్లర్క్ రవి తదితరులు క్లబ్ కార్యదర్శి డిజిటల్ సైన్‌ను సైతం మిస్ యూజ్ చేసి కోట్లు నొక్కేసినట్లు క్లబ్ సభ్యులే బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో ప్రముఖంగా వెలుగొందిన స్థానిక ఎమ్మెల్యేతోపాటు జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి అండదండలతోనే క్లబ్‌లో అక్రమాలకు తెరలేపారన్న ఆరోపణలున్నాయి. వారి కనుసన్నల్లోనే అక్రమంగా సభ్యత్వాలు జారీ చేసినట్లు ప్రచారం సాగుతోంది. లెక్కా పత్రం లేకుండానే నీకింతా..నాకింతా అన్నట్లుగా గత పాలకవర్గాలు రాజకీయ నాయకులతో కుమ్మక్కై అందిన కాడికి దండుకున్నారు. గత పాలకవర్గాల అసమర్థత, స్వార్థ బుద్ధితోనే క్లబ్ పరువు బజారున పడిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

- వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి

అక్రమంగా సభ్యత్వాలే కాదు.. రూముల అద్దె, స్విమ్మింగ్ ఫూల్, బార్ వ్యవహారాల్లోనూ చేతి వాటం

డిజిటల్ సైన్ సైతం మిస్ యూజ్

కార్యదర్శుల అసమర్థతపై అనుమానాలు

ప్రైవేట్ పెత్తనంపై భగ్గుమంటున్న ఉద్యోగ సంఘాలు



2లో..

## మార్చి 2026 నాటికి దేవాదుల పూర్తి

సోనియాగాంధీ చేతుల మీదుగా ప్రారంభం

నాడు శంకుస్థాపన చేసింది ఆమే

నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

దేవాదుల పనులు పరిశీలించిన మంత్రులు



8లో

డివిజన్ సమస్యలపై

## గళమెత్తిన కార్పొరేటర్

బల్దియా ఎదుట ధర్నా

అధికారులు నిర్లక్ష్యం వీడాలని డిమాండ్

13 డిమాండ్లతో అడిషనల్ కమిషనర్‌కు వినతి



2లో

## కలెక్టర్‌ను కలిసిన ఎంపీ కడియం కావ్య

# అంతా మోసం..

**అక్రమంగా సభ్యత్వాలే కాదు..**

**రూముల అద్దె, స్విమ్మింగ్ పూల్, బార్ వ్యవహారాల్లోనూ చేతి వాటం**

**డిజిటల్ సైన్ సైతం మిస్ యూజ్**

**కార్యదర్శుల అసమర్థతపై అనుమానాలు**

**ప్రైవేట్ పెత్తనంపై భగ్గుమంటున్న ఉద్యోగ సంఘాలు**





**వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి :** వరంగల్ క్లబ్ అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. క్లబ్ లో రాజకీయ నాయకులు ప్రవేశించడంతో దాని స్వరూపమే మారిపోయింది. రిక్రియేషన్ ను పక్కన బెట్టి అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా గత పాలక వర్గాలు పనిచేశాయన్న ఆరోపణలున్నాయి. గతంలో క్లబ్ మేనేజర్ గా పనిచేసిన గోపాల్ రెడ్డి, ఈసీ మెంబర్ రాజిరెడ్డి, ఆఫీస్ క్లర్క్ రవి తదితరులు క్లబ్ కార్యదర్శి డిజిటల్ సైన్ ను సైతం మిస్ యూజ్ చేసినట్లు క్లబ్ సభ్యులు బహిరంగంగా చెబుతున్నారు. ఇందులో గత కార్యదర్శుల అసమర్థత స్పష్టంగా కనిపిస్తోంది. వీరు అతిగా నమ్మడంవల్లే ఈ సమస్య వచ్చిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొత్త సభ్యత్వాలను ఎవరు తప్పు పట్టకపోయినప్పటికీ చెక్కుల జారీ.. నకిలీ రసీదులు, ఎంపిక విధానంలోనే అసలు మర్మం దాగి ఉందనే ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వంలో ప్రముఖంగా వెలుగొందిన స్థానిక ఎమ్మెల్యే, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి అండతోనే వీరు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్న ప్రచారం సాగుతోంది. వారి కనుసన్నలోనే నూతన సభ్యత్వాల పేరిట కోట్లు దండుకునేందుకు స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గత పాలకవర్గాల అసమర్థత వల్లే క్లబ్ పరువు మంటగల్సిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

## అసలు దరఖాస్తులైనా ఉన్నాయా?

వరంగల్ క్లబ్ లో ప్రస్తుతం 1,390 మంది శాస్వత, సాధారణ సభ్యులు ఉన్నట్లు అధికారికంగా ప్రకటిస్తున్నారు. క్లబ్ లో నూతనంగా సభ్యత్వం తీసుకునే ప్రతి సభ్యుడు తన దరఖాస్తుపై విధిగా ఇద్దరు సభ్యులతో సంతకాలు చేయించాల్సి ఉంటుంది. మొత్తం సభ్యుల్లో 154 మంది అక్రమంగా వచ్చి చేరినట్లు చెబుతున్న పాలకవర్గం మిగిలిన సభ్యుల సభ్యత్వ నమోదుపై క్లారిటీ ఇవ్వడంలేదు. వారి దరఖాస్తులైనా ఉన్నాయా? లేవా? అనే వివరాలను బహిర్గతం చేయడం లేదు. క్లబ్ లో వినియోగించిన చెక్కుల వివరాలను తెలపడం లేదు. క్లబ్ లో అవినీతి, అక్రమాలు జరిగినట్లు త్రీ మెన్ విచారణ కమిటీ సైతం నిర్ధారించినప్పటికీ వాటి వివరాలను ప్రస్తుత పాలకవర్గం వెల్లడించడం లేదు. ఒకవేళ తప్పులు జరగలేదని నిర్ధారిస్తే.. ఎలాంటి అవినీతి, అక్రమాలు ఇప్పటివరకు తాము గుర్తించలేదనే ప్రకటన కూడా చేయలేదు. తక్షణం వరంగల్ క్లబ్ లెక్కలపై శ్వేత పత్రం విడుదల చేయాలి. క్లబ్ ఖాతాను, బ్యాలెన్స్ షీట్ వివరాలను వెల్లడించాలి. గత పుష్కర కాలంగా వరంగల్ క్లబ్ లో ఏమి జరిగిందో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ఉంది.

## అక్రమాలపై ఆరా..

వరంగల్ క్లబ్ లో నూతన సభ్యత్వాల కోసం చెల్లించిన సొమ్మును స్వాహా చేశారన్న ఆరోపణలపై ప్రస్తుత పాలకవర్గం దృష్టి సారించింది. సభ్యులు లక్షన్నర నుంచి.. మూడు లక్షల వరకు క్లబ్ బాధ్యులకు అప్పగించినట్లు చెబుతున్నప్పటికీ ఆ నిధులు క్లబ్ ఖాతాలో జమ కాలేదు. అక్రమార్కుల జేబుల్లోకి పోయిన ఈ సొమ్మే రూ.3కోట్లకు పైన ఉంటుందని అంచనా వేశారు. అయితే క్లబ్ లో జరిగిన అవినీతి, అక్రమాల లెక్కలను తేల్చాలని ప్రస్తుత పాలకవర్గం పట్టుదలతో ముందుకెళుతోంది. దీనికి సహకరించిన వారిపై ప్రస్తుత కమిటీ అన్ని కోణాల్లో ఆరా తీస్తోంది. సభ్యులు చెల్లించిన వాటాదనం, ఫీజు స్వాహా చేశారన్న ఆరోపణలపై 2024 మే నెల మొదటి వారంలో ముగ్గురు సభ్యుల కమిటీ విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంలో అప్పటి కార్యదర్శులకు, కమిటీకి నేరుగా సంబంధం ఉందా? లేదంటే ఉద్యోగులు మాత్రమే నిధులు స్వాహా చేశారా? అనే కోణంలో క్షుణ్ణంగా విచారణ జరుగుతోంది. పాలకవర్గం కళ్లుగప్పి సిబ్బంది ఎవరైనా నకిలీ రసీదులు సృష్టించారా? ఎవరి పాత్ర ఎంత అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. క్లబ్ ఆదాయ వ్యయాలపైన త్రీ మెన్ కమిటీ దృష్టిని కేంద్రీకరించింది. అయితే త్రీ మెన్ కమిటీ దర్యాప్తులో పలు విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

## ఆఫీసర్స్ క్లబ్ హైజాక్!

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసుకున్న ఆఫీసర్స్ క్లబ్ లో కొందరు బడా బాబులు చొరబడి దీనిని హైజాక్ చేశారు. జిల్లా కలెక్టర్లుగా పని చేసిన ఐఏఎస్ అధికారుల సహాయ, సహకారాలతో అన్ని విధాల అభివృద్ధి చెందిన క్లబ్ నేడు అక్రమార్కులకు కల్పతరువుగా మారింది. గతంలో క్లబ్ కార్యదర్శిగా పనిచేసిన బిగ్ షాట్ పొద్దుటూరి నారాయణ రెడ్డి రాష్ట్ర పెద్దల సహకారంతో దీనిని వరంగల్ క్లబ్ గా మార్చారు. వరంగల్ కలెక్టర్ గా జే.బాపురెడ్డి పని చేసిన కాలంలో ఈ మార్పు జరిగింది. ఈ క్లబ్ లో దశలవారీగా సంపన్నులు, బడా కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ వృత్తుల వారు చొరబడ్డారు. దీంతో క్లబ్ సభ్యత్వం 1,390 మందికి చేరింది. అయితే ఇందులో ప్రైవేట్ వ్యక్తులు 90శాతం మంది ఉంటే ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు కేవలం పది శాతం కూడా లేకుండా పోయారు. అధికారులు బదిలీ కావడం, కొందరు సభ్యత్వాలు వదులుకోవడంతో క్లబ్ పూర్తిగా బడా కాంట్రాక్టర్ల చేతిలోకి వెళ్లింది. దీంతో ఇందులో సభ్యత్వం అంటేనే స్టేటస్ సింబల్ గా మారింది. పెత్తందారులు, సంపన్నులంతా ఆఫీసర్స్ క్లబ్ లో సభ్యులుగా చేరి దానిని తమ సొంత ఆస్తిలా భావించేవారు. ధనార్జనే ధ్యేయంగా క్లబ్ లో చేరిన కొంతమంది కాగితాల్లో ఆఫీసర్స్ క్లబ్ ను వరంగల్ క్లబ్ గా మార్చివేసి తమ ఆదిపత్యాన్ని కొనసాగించారు. ప్రస్తుతం ఇది సంపన్నులకు కేంద్రంగా బాసిల్లుతోంది. దొరల పెత్తనం ఎక్కువైంది. రెడ్ల రాజ్యం నడుస్తోంది.

## భగ్గుమంటున్న ఉద్యోగ సంఘాలు..

వరంగల్ క్లబ్ లో ప్రభుత్వ అధికారులకు సరైన భాగస్వామ్యం లేదని టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ అసోసియేషన్ తోపాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆఫీసర్స్ క్లబ్ ను హైజాక్ చేసి వరంగల్ క్లబ్ గా మార్చుకోవడం పట్ల వారు భగ్గుమంటున్నారు. క్లబ్ లో జరుగుతున్న ఆర్థిక నేరాలపై ప్రభుత్వం తగు విచారణ జరపాలని వారు కోరుతున్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరిని వదలొద్దని, ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఆగొద్దని వారు సూచిస్తున్నారు. దీనిపై హనుమకొండ కలెక్టర్, వరంగల్ సీపీ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మార్చి 2026 నాటికి దేవాదుల పూర్తి



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గంగారం దేవాదుల ఇంటెక్ పంప్ హౌస్ ను ఇంజనీర్లతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమక్క సాగర్ ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహిస్తున్నారు. కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల పంపింగ్ స్టేషన్‌ను వారు సందర్శించారు. ప్రాజెక్టు ఇంటెక్‌వెల్, పంప్ హౌస్‌ను పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడంపై అధికారులతో మంత్రులు సవిరీక్ష నిర్వహించారు. మార్చి 2026 నాటికి దేవాదుల ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నాడు ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిపిన ఈ ప్రాజెక్ట్ ను అమెతోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పురోగతి పై లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ వద్ద శుక్రవారం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు జలప్రధయానిగా మారనున్న దేవాదుల పూర్తి అయితే 60 టీఎంసీల నీటితో 300 రోజులు పాటు ఇక్కడి పంటపొలాలుకు అందించడం ద్వారా సస్యశ్యామలంగా మారుతాయన్నారు. టైం బాండ్ ప్రోగ్రాంల ద్వారా పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్, దేవాదుల ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామన్నారు. ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు భూసేకరణ ఆటంకంగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ ల డిజైన్ లు చేసింది కానీ భూసేకరణ జరపలేదని దుయ్యబట్టారు. ఆటంకాలను అధిగమించేందుకు రాష్ట్ర స్థాయిలో భూసేకరణ కొరకు ప్రత్యేకంగా ఐఏఎస్ అధికారిని నియమించ నున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రాజెక్ట్ లు ఇసుకతో, మట్టితో పూడి పోతున్నాయని వాటి తొలగింపునకు ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించ బోతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేంత వరకు కుడా ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్ కు నీటి కేటాయింపులు జరగ లేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన మీదటనే సీడబ్ల్యూసీతో సంప్రదింపులు జరిపి 67 టీఎంసీల ప్రతిపాదనలు పంపామన్నారు. ఇక్కడి సమ్మక్క-సారక్కల పరిస్థితి అందుకు భిన్నంగా లేదన్నారు. ఇప్పటికీ ఒక్క చుక్క కుడా నీటి కేటాయింపులు లేవు అంటే రైతుల పట్ల బీఆర్ఎస్ కున్న ప్రేమ ఏ పాటిదో అర్థం అవుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సమష్టిగా నిర్ణయం తీసుకుని సమ్మక్క-సారక్క ప్రాజెక్ కు అవసరమైన ఎన్ ఓసీ కోసం పొరుగున ఉన్న ఛత్తీస్ ఘడ్ తో సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన ఎంపీ కడియం కావ్య..

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవిని శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పూల మొక్కను అందజేశారు. వరంగల్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులతో పాటు జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ తో ఎంపీ కూలంకషంగా చర్చించారు. ప్రధానంగా మామునూరు విమానాశ్రయ ఏర్పాటు ప్రతిపాదనల ప్రగతిని కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ చారిత్రక ప్రాశస్త్యాన్ని ప్రస్ఫుటం చేసే నిర్మాణాల పరిరక్షణ విషయంలో పురావస్తు శాఖ తీసుకోబోయే చర్యల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కావ్య కు వివరించారు. ప్రాధానంగా వరంగల్ కోట ప్రాంతంలో కాకతీయుల కాలం నాటి జీర్ణావస్థలో ఉన్న కట్టడాల పునర్ వైభవం దిశగా ఇప్పటికే చేపట్టిన కార్యచరణను కూడా కలెక్టర్ వివరించారు. నగరం చుట్టూ విస్తరించే గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదనల గురించి రూపొందించిన బ్లూ ప్రింట్ పై కలెక్టర్, ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు వివరించారు.

## పాఠశాల స్థితిగతులపై చర్చ



**వరంగల్ వాయిస్, మొగిలిచర్ల :** స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు తానం మనోహర్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల స్థితిగతులపై ఉపాధ్యాయులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పొలం జైపాల్ రెడ్డి యూఎస్ఏ, డాక్టర్ పోరండ్ల కిషన్, పొలం సత్యనారాయణ రెడ్డి, కైలాస భాస్కర్, కూసూరి సదానందం, బండి నరసయ్య, ప్రముఖ అడ్వకేట్ వనం బాలరాజు, కల్వచర్ల నరసింహ స్వామి, కామగోని రఘుపతి, బిదద రాజు, ప్రేమ సాగర్ రాజు, ఈసగాల సాంబమూర్తి, జనార్ధన్, ఆడెపు రమేష్, గాదం కట్టయ్య, అప్పని సాగర్ పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మైనర్ బాలిక మృతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేయూ ఎక్స్ రోడ్డు దగ్గరలోని విద్యానగర్ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని (16) అనుమానస్పదంగా మృతి చెందింది. గురువారం కాలేజీ వెళ్లిన సదరు విద్యార్థిని సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురై 100 డయల్ చేశారు. దీంతో సుబేదారి పోలీసులు తక్షణమే స్పందించి అమ్మాయి వాడే మొబైల్ ఫోన్ లొకేషన్ తీయడం ద్వారా వడ్డేపల్లి చెరువు సమీపంలో చూపించింది. తక్షణమే స్పందించిన పోలీస్ సిబ్బంది వడ్డేపల్లి పరిసర ప్రాంతంలో వెతకడంతో శుక్రవారం ఉదయం శవం బయటకు కనబడటంతో వెలికి తీసి ఎంజీఎం మార్చురుకి తరలించారు. వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సుబేదారి ఎస్సై రామారావు తక్షణమే అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డెంగీ ఫీవర్‌పై ప్రత్యేక మెడికల్ క్యాంపు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 32వ డివిజన్ లో డెంగీ వైరల్ ఫీవర్ కేసు నమోదు కాగా అప్రమత్తమైన స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి మెడికల్ క్యాంపు నిర్వహించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ బీరన్నకుంట లో డెంగీ వైరల్ ఫీవర్ కేసు నమోదైందని తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి వెంటనే అప్రమత్తమై సంబంధిత వైద్యాధికారులతో మాట్లాడారు. కాలనీలో ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచిత పరీక్షలు చేయించారు. అదేవిధంగా శానిటైజర్ సిబ్బందితో డెంగీ వైరల్ ఫీవర్ కు గురైన వారి నివాసంలో శుభ్రత చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తో పాటు వైద్యాధికారులు, వైద్యులు అనిత, మోహన్ రావు, ఆశావర్కర్లు, శానిటైజర్ సిబ్బంది శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులనే ప్రతిష్ఠిద్దాం, పూజిద్దాం

### సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మట్టి గణపతులనే ప్రతిష్ఠించి, పూజించండి పర్యావరణాన్ని పరిరక్షించండి, భావితరాలను సంరక్షించండని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ కోరారు. సెప్టెంబర్ 7న వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణానికి మేలు చేసే మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. తాను సభ్యుడిగా ఉన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో చర్చించి మట్టి విగ్రహాల పంపిణీకి సన్నాహాలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పోటీ పడాలి



### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పోటీ పడాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర అండర్-18 బాల బాలికల అథ్లెటిక్ రన్నింగ్, జంపింగ్, త్రో బాల్, ఖోఖో పోటీలను శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ అండర్-18 ఛాంపియన్ షిప్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో క్రీడారంగంలో పోటీ పడుతున్న దేశాలలో భారతదేశం కూడా నిలుస్తున్న విషయం మీరందరూ గ్రహించాలన్నారు. అదే స్ఫూర్తితో ఈ క్రీడల్లో మీ అత్యుత్తమంగా ప్రదర్శించి పై స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ వేదికలో ప్రతి విద్యార్థి విజయ పథంలో వెళ్లే సెప్టెంబర్ 19న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రదానాలు ఉంటాయని తెలిపారు. ఎంచుకున్న క్రీడ ఏదైనా ఒక నిర్ణీత లక్ష్యంతో మీరందరూ ముందుకు సాగాలన్నారు. కోచ్ చూపిన బాటలో నడుస్తూ, మీలో ఉన్న నైపుణ్యం మరింత పెంపొందించుకోవాలని, మీకు అన్ని విధాలుగా జిల్లా తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అథ్లెటిక్ చైర్మన్ ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ అన్నారు. కాశిబుగ్గలో నరేంద్రనగర్ హైస్కూల్ లో దాదాపు 200 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంపకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై, టి-సేఫ్ అప్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. షీ టీమ్ మొబైల్ నంబర్, సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270లకు ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని తెలిపారు. హెడ్మాస్టర్ ఎస్.వెంకటేశ్వర్ రావు, టీచర్స్ డి.వేణు, బి.స్వామి, జె.ప్రవీణ్, టి.కుమారస్వామి, షీ టీమ్ కానిస్టేబుల్ కె.వంశీకృష్ణ, ఉమెన్ కానిస్టేబుల్ సువార్త పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న కరాటే ర్యాలీ

### మిమ్మల్ని మీరు రక్షించుకోవడం నేర్చుకోండి

### కరాటే కోచ్ గడదాసు మణికంఠ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** డబ్ల్యూఎఫ్ఎస్ కేఓ వరంగల్ జిల్లా కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ కరాటే ప్రాముఖ్యత తెలియడం కోసం ఆదివారం ఉదయం 6 గంటలకు పోచంమైదానం సర్కిల్ నుంచి పోస్టాఫీస్ సర్కిల్ వరకు కరాటే మాస్టర్స్, విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకుడు ప్రముఖ కరాటే కోచ్ గడదాసు మణికంఠ తెలిపారు. కరాటే, మార్షల్ ఆర్ట్స్ పిల్లలను ఆత్మరక్షణ పద్ధతులతో సన్నద్ధం చేస్తాయి, పిల్లలు క్లిష్ట పరిస్థితులను ఆత్మవిశ్వాసంతో, నైపుణ్యంతో ఎదుర్కోగలుగుతారు. నిర్మాణాత్మక సూచనల ద్వారా, పిల్లలు తమను వారి స్నేహితులను రక్షించుకోవడానికి వ్యూహాలను నేర్చుకుంటారు. పురుషులు వారి భద్రతను మెరుగుపర్చుకోవడంతో పాటు మహిళలకు చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ ర్యాలీలో వరంగల్ లోని ప్రముఖ కరాటే మాస్టర్స్ తెలంగాణ పోలీస్ కరాటే కోచ్ సురేష్, డబ్ల్యూఎఫ్ఎస్ కేఓ తెలంగాణ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, గనపాక రవి, పరమేష్, సలీం పాషా, రవి, యాకూబ్ పాషా, రియాజ్ పాషా, వినయ్, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు వరంగల్ నగరంలోని ప్రముఖులు, వాకర్స్ అసోసియేషన్ వారు స్వచ్ఛందంగా ఈ కరాటే ర్యాలీలో పాల్గొని తమకు మద్దతు తెలపాలని మణికంఠ కోరారు.

# సెప్టెంబర్ 1న ఘనంగా వడ్డేపల్లి బోనాలు

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సెప్టెంబర్ 1న ఘనంగా వడ్డేపల్లి బోనాల పండుగను నిర్వహిస్తున్నట్లు మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. వడ్డేపల్లి గ్రామ పెద్దలు, కుల సంఘాల ప్రతినిధులతో వడ్డేపల్లి పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా వడ్డేపల్లి పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆనవాయితీగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. బోనాల పండుగ సందర్భంగా పలారాల బండి ఊరేగింపు సైతం ఉంటుందని తెలిపారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుల మధ్య పోచమ్మ వారికి బోనాలను సమర్పిస్తామన్నారు. కులాలకతీతంగా, మతాలకతీతంగా, పార్టీలకతీతంగా బోనాల పండుగలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల పండుగ నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను దాస్యం వినయ్ భాస్కర్ పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణ శ్రవణ్ కుమార్, రాజన్న, రాంబాబు, సమ్మయ్య, నవీన్, సతీష్, కుమారస్వామి, భిక్షపతి, వెంకన్న, కోటి, రమేష్, సంపత్ రెడ్డి , రవీందర్, రామ్ చందర్, గణేష్, సురేష్, రవి, నాగరాజు, సంతోష్, సంపత్, ఐలయ్య, మహేందర్, శ్రీను, మల్లన్న, రాము, కుమారస్వామి, అనిల్, విపుల్, శ్రీధర్, వేణు, కిషోర్, అశోక్, క్రాంతి, రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ బీజేపీతోనే సాధ్యం

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** బూత్ స్థాయి కార్యకర్తకు సభ్యత నమోదు చేసే విధంగా చేపట్టాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. సభ్యత్వ నమోదు కార్యశాల-2024 కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి సూచనల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం రమేష్ అధ్యక్షతన, మండల సభ్యత్వ నమోదు ప్రముఖ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై మాట్లాడుతూ విశ్వగురువుగా భారత్ గా మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమన్నారు. అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చే బీజేపీకి మరింత బలాన్ని ఇచ్చేందుకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు-2024 కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదు కోసం 8800002024 నంబర్ కు కాల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. అభివృద్ధి, ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పని చేసే బీజేపీకి అండగా ఉండేందుకు సభ్యత్వాన్ని స్వీకరించి, పార్టీకి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరడం ప్రతి బీజేపీ నాయకుల, కార్యకర్తల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సభ్యత్వ నమోదు ప్రక్రియ విధానాన్ని తెలుసుకొని, ప్రతి బూత్ స్థాయి కార్యకర్తకు ఈ నమోదు ప్రక్రియను తెలియజేసేందుకు శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శులు నరహర శెట్టి రామకృష్ణ, మామిడి విజయ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పురాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, శివ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ, దళిత మోర్చా మండల అధ్యక్షుడు సురేష్, సీనియర్ నాయకులు రమణారెడ్డి, దేవరాజు, విద్యాసాగర్, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు సుమన్, రాజశేఖర్, భాషని నవీన్, సీతారాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రమేష్, శీను, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ నేతలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని అక్కంపేట గ్రామంలో శుక్రవారం బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఉగా సాయి కృష్ణ తమ్ముడు ప్రవీణ్-స్వప్న విహావా విందు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతి లాల్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఉగా సాయి కృష్ణ, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, భయ్యా పైడి కళ్యాణ్, వేల్పుల రాజకుమార్, మండల ఉపాధ్యక్షుడు గట్టు వేణు, మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బీజేపీ సానుభూతిపరులు ఎరుకల వెంకన్న, బత్తుల సుమంత్, బూత్ అధ్యక్షులు వేముల సురేష్, పోగుల యాదగిరి, వజ్ర రవికుమార్, కొన్నె రాజేందర్, యువ నాయకుడు రాచర్ల నరేష్, గోనె రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయం, ధర్మం గెలుస్తుంది



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాజకీయంగా అక్రమంగా ఇరికించిన బోగస్ కేస్ నుంచి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విడుదలైన సందర్భంగా భారత జాగృతి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మడిపెల్లి సుశీల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం భద్రకాళి దేవస్థానంలో అమ్మవారికి 116 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సుశీల్ గౌడ్ మాట్లాడుతూ న్యాయం, ధర్మం గెలుస్తుందని, అక్రమంగా ఇరికించిన కేసు నుంచి ఎమ్మెల్సీ కవిత విడుదలవడం సంతోషం కలిగించిందన్నారు. న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, కవిత త్వరలోనే నిర్దోషిగా నిరూపితం అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్, మహిళా నాయకురాలు అనిత, మంజుల, శ్రీకాంత్ చారి, పరుశురాములు, భైరపాక ప్రశాంత్, ప్రణయ్, రాకేష్, రాజశేఖర్, శ్రీనివాస్, బంటి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తనతో పాటు స్నేహం చేసి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన నక్కల ఉపేందర్ కుటుంబ సభ్యులకు ఆయన స్నేహితులు రూ.20000 ఆర్థిక సాయం చేసి చేయూతనిచ్చారు. చదువుకుంటూ స్నేహం చేస్తూ అందరితో కలిసి మెలిసి ఉండే స్నేహితుడు మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని స్నేహితులందరు ఆర్థికంగా ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు రాజు, పాశం మహేందర్, జీడికంటి రాజు, దున్నపోతుల రవి, పెండ్లి యుగేందర్, పొట్లపల్లి వీరేందర్, రాసమల్ల లింగస్వామి, గువ్వ రాజు, బోయిని కృష్ణమూర్తి, బోయిన యాదగిరి, నక్కల సోమరాజు, బెజ్జం భాస్కర్, కీర్తి వెంకటేశ్వర్లు, గుడిపాటి తిరుపతి, మాయ పర్వతాలు, గుర్రాల కుమారస్వామి, చెరుకు అశోక్ చెరుకు, శ్రీనివాస్, మరపాక దుర్గాప్రసాద్, అశోక్, రామాచారి పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మకు అభిషేకం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని కాశిబుగ్గ ఇంద్ర గాంధీ విగ్రహం దగ్గర శ్రీ బంగారు మైసమ్మ గుడిలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారికి అభిషేకం ప్రత్యేకమైన అలంకరణలతో అలంకరించి ప్రత్యేకమైన పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి వెల్దండి ఓంకార్, కుడికాల కోటి, మామిడాల సతీష్ కట్టర్ హిందూ, కూచన రవీందర్, రాయబారపు యుగేందర్, వనం బాలరాజు, నల్ల సతీష్, కందగట్ల శ్రీనాథ్, తలకోటి భాస్కర్ లింగం, బిట్ల వెంకటరత్నం, నోముల రాజేశ్వర్, కందగట్ల సుధాకర్, మాలపురి శివ, పిల్లల వెంకన్న, వెల్దండి దామోదర్, కూచన శివ, నలివెల అజయ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) కలకోటి మహేందర్ దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్ లు మండి పడ్డారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బీసీల పట్ల ప్రభుత్వ మొండి వైఖరినీ వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ కోసం గత ఆరు రోజులుగా ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్న బీసీ నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, బత్తుల సిద్దేశ్వర్, జక్కని సంజయ్ కుమార్ ల ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ నాయకులు చేస్తున్న దీక్షలు కాంగ్రెస్ పార్టీకి మరణ శిక్షలుగా మారనున్నాయని, వెంటనే సీఎం, మంత్రులు స్పష్టమైన ప్రకటన చేసి దీక్షలను విరమింపజేయాలని లేనిపక్షంలో దళిత, సామాజిక, ప్రజాసంఘాలు, బీసీ సంఘాలను కూడగట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూసల సాయిబాబా, తెలంగాణ ఉద్యమకారుడు దామెర కొమురయ్య, డీబీఎఫ్ నాయకులు గొడిశాల హరినాథ్, మోరే ఐలయ్య, పసుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన బోలేరో వాహనం

### రెండు బైకులకు, విద్యుత్ స్తంభానికి ఢీ

### ఐదుగురికి తీవ్ర గాయాలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కోళ్లను రవాణా చేసే బోలెరో వాహనం అతి వేగంతో అదుపు తప్పి రెండు ద్విచక్ర వాహనాలు, విద్యుత్ స్థంభాన్ని ఢీ కొట్టడంతో 5 గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన జిల్లా కేంద్రంలోని అయ్యప్ప నగర్ సమీపంలో 365వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. బొలెరో వాహనం గూడూరు మండలం ఊట్ల మట్టేవాడ నుంచి కోళ్లు కొనుగోలు చేయడానికి జనగాం వెళ్తుండగా మార్గం మధ్యలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో దరావత్ వీరన్న, ఝాన్సీ, పగడయ్యలతో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనంలో హుటా హుటిన జిల్లాప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ద్విచక్ర వాహనాలను, విద్యు త్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగిన ప్రాంతం విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారమయమైంది. ప్రమాద ఘటన సమాచారం తెలుసుకొని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. క్షతగాత్రుల బంధుమిత్రుల రోదనలు ఆసుపత్రి ప్రాంగణంలో మిన్నంటాయి.

## పద్మశాలీల అభివృద్ధికి కృషి చేయాలి



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు, నేత కార్మికులకు చేనేత చేయూత పథకం కింద త్రిఫ్ట్ ఫండ్ పొదుపు పైసలు పాత బకాయిలు రూ.90 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమనాథుని సత్యనారాయణ తెలిపారు. చేనేత కార్మికులు గత ప్రభుత్వం ఇస్తున్న ప్రతి ఒక్క చేనేత కార్మికుడికి రూ.2500 నుంచి 500 కండలు చుట్టే వారికి ఇస్తున్న వాటికి కూడా ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. 50 సంవత్సరాల నిండిన కొత్తగా అప్లికేషన్ పెట్టుకున్న చేనేత కార్మికులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం చేనేత కార్మికులకు సంక్షేమం కోసం పద్మశాలీల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## గొర్లవీడు ఉన్నత పాఠశాలలో హెల్త్ చెకప్



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** మండలంలోని గొర్లవీడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు డి.అనిత ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల విద్యార్థులకు హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో మొత్తం 80 మంది విద్యార్థులు ఉండగా నేడు 65 మంది విద్యార్థులకు ఆర్ బీఎస్ కే (రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం) ద్వారా హెల్త్ చెకప్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ బీఎస్ కే డాక్టర్ రవి విద్యార్థులను పరీక్షించి నలుగురు విద్యార్థులకు స్కిన్ ఎలర్జీ ఉన్న కారణంగా వారిని భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి రెఫర్ చేశారు. అదే విధంగా ఆప్తాల్మిక్(కంటి) ఆఫీసర్ రవికుమార్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఎనిమిది మంది విద్యార్థులకు కంటిచూపు సరిగా లేదని నిర్ధారించి, ఎనిమిది మంది విద్యార్థులకు కళ్లద్దాలు రెఫర్ చేశారు. వీరికి కళ్ల అద్దాలు ఇవ్వబడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రోజా, ఏఎన్ఎం జగదీశ్వరి, ఉపాధ్యాయులు కె.దేవదాసు, ఎ.జయ ప్రకాష్, కె.శంకర్రావు, బి.వెంకటేశ్వర్లు, కటంగూరు వంశీ, ఎస్.కుమారస్వామి, మేనక, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక మున్సిపల్ పరిధిలోని మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి తండ్రి నల్లెల్ల రాజయ్య ఇటీవల మరణించగా, ఐదవ రోజు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య నల్లెల్ల రాజయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పర్నెం తిరుపతి రెడ్డి, అడిదల చంద్రారెడ్డి, మడికొండ సంపత్ కుమార్, ఆముదాలపల్లి మల్లేష్, డాక్టర్ మడికొండ శ్రీను, బొట్ల రవీసామ్రాట్, ఆదిరెడ్డి, బీమిడి నాగిరెడ్డి, చేరిపెల్లి శంకర్ పాల్గొన్నారు.

## మడికొండ సీఐ పుల్యాల కిషన్‌కు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** ఇటీవల మడికొండ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన పుల్యాల కిషన్ ను శుక్రవారం తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి రాజయ్య గౌడ్, బుర్ర శ్యామ్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు గ్రామంలోని ఒక ప్రైవేటు స్కూల్ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో గోదావరిఖనికి ప్రాంతానికి చెందిన ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. గోదావరిఖని నుంచి కాళేశ్వరం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కొయ్యూరు చౌరస్తా వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఆమె కాలు ఫ్రాక్చర్ కావడంతో రోడ్డుపై మహిళ విలవిలలాడుతూ కొట్టుమిట్టాడింది. ప్రైవేట్ స్కూల్ బస్సు నిర్లక్ష్యంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బాధితులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గత మార్చి నెలలో అదే స్కూల్ కి చెందిన టాటా ఎస్ వాహనం వల్లెంకుంట గ్రామంలో పలువురు ని ఢీకొట్టిన ఉదంతం ఉంది. తరుచూ నిర్లక్ష్యంగా పరిమితికి మించి బస్సులు, టాటా ఏస్ వాహనాలు నడిపిస్తున్న స్కూల్ యాజమాన్యంపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## బ్రాహ్మణ పెల్లి ఆంజనేయ శాస్త్రి సేవలు చిరస్మరణీయం

### ప్రథమ వర్ధంతి సభలో కొనియాడిన వక్తలు



**వరంగల్ వాయిస్, కొత్తవాడ :** ఆధ్యాత్మిక , సామాజిక పలు రంగాల్లో విశేష సేవలు అందించిన బ్రాహ్మణపల్లి ఆంజనేయ శాస్త్రి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తారని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం వరంగల్ కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భవన్ లో కీర్తిశేషులు ఆంజనేయ శాస్త్రి ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా శాస్త్రి చిత్రపటానికి వారి సతీమణి శారద, కుమారుడు అభిషేక్ ,కుమార్తె అభినేత్రి, అల్లుడు ప్రసాద్ శర్మ, కిరణ్ శర్మలతో పాటు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన ప్రముఖులలో డాక్టర్ జీఆర్ భరత్ కుమార్, కంభంపాటి కుమారస్వామి, తాటిపాముల వెంకట్రాములు, యెలుగం చిన్న కొమురయ్య, మాజీ కార్పొరేటర్లు చిన్న భద్రయ్య, దామెర సర్వేశం, పలుస వెంకట స్వామి, మంత్రి లింగమూర్తి , యెలుగం చిన్న వీరస్వామి, మాటేటి రాములు, దాసరి రాజయ్య, కొలిపాక మధునయ్య, వేల్పుల అంజయ్య, బొళ్ల సారంగపాణి, మండల శంకర్, నన్నపునేని సంజీవరావు, వలుస లక్ష్మీనారాయణ, తౌటం రాజమల్లు, అడిచర్ల భిక్షపతి, కూచన సదానందం తదితరులున్నారు. ఆంజనేయ శాస్త్రితో తమకున్న అనుబంధాన్ని వక్తలు గుర్తు చేసుకున్నారు. నిస్వార్ధంగా, నిజాయితీగా ఆధ్యాత్మిక పరంగానే కాకుండా సమాజ అభివృద్ధికి ప్రజాహితమే లక్ష్యంగా శాస్త్రి కృషి చేశారని, నేటి తరం వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని వక్తలు కోరారు.

## ఘనంగా శ్రీకృష్ణ మురళి మందిరంలో కుంకుమార్చన




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలో శ్రావణ మాస చివరి శుక్రవారం సందర్భంగా పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీకృష్ణ మురళి మందిరంలో శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొని కుంకుమార్చన పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ శ్రావణ మాసంలో ప్రత్యేకంగా మహిళలకు చివరి శుక్రవారం ఎంతో పవిత్రమైనదని, దానికి తగిన విధంగా పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీకృష్ణ మురళీ మందిరంలో కుంకుమ పూజలో 500 మంది మహిళలు పాల్గొనే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు చాలా బాగున్నాయని కొనియాడారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు హనుమాండ్ల రామ్మోహన్ రెడ్డి, మాశెట్టి జమునలు సంయుక్తంగా మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుంచి ఆలయ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తూ అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం కుంకుమార్చ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌కు అకడమిక్ పార్టనర్‌షిప్ సర్టిఫికేట్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ ప్లాజా హొటల్‌లో శుక్రవారం జరిగిన అకడమిక్ లీడర్స్ కనెక్ట్ మీటింగ్‌లో వరంగల్ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మొంగోడిబి అకడమిక్ పార్టనర్‌షిప్ సర్టిఫికేట్‌ను సగర్వంగా అందుకుంది. ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ బృందం ఇంజినీరింగ్ విద్యార్థులను పరిశ్రమ అవసరాలు, అంచనాలను అందుకోవడానికి వారి సాంకేతిక పరిజ్ఞానం, సామర్థ్యాలను విస్తరించేందుకు ప్రేరేపించింది. అసోసియేట్ డీన్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇండస్ట్రీ ఇంటరాక్షన్స్ డాక్టర్ రాజు చింతకింది ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 222 మందికి పైగా విద్యార్థులు ఈ మొంగోడిబి సెల్ఫ్ లెర్నింగ్ అసైన్‌మెంట్‌లను పూర్తి చేసి నైపుణ్యం పెంచుకున్నారని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.ప్రకాష్ మాట్లాడుతూ కళాశాలలోని అత్యాధునిక మౌలిక సదుపాయాలను ఉపయోగించి పరిశ్రమ అవసరాలను తీర్చడానికి ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం మొంగోడిబి టెక్నాలజీ-ఫోకస్డ్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, రీసెర్చ్-ఓరియెంటెడ్ రియల్ టైమ్ ప్రాజెక్ట్‌లను నిర్వహించాలని యోచిస్తున్నామని చెప్పారు. వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజీల డైరెక్టర్లు, మేనేజ్‌మెంట్ నిరంతర కృషి, చొరవలకు ఐఐఐసీ టీమ్ సభ్యులు, హెచ్‌ఓడీలకు వారి అభినందనలు తెలియజేశారు.

## పెద్ది గణేష్ రెడ్డికి అవార్డు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పార్క్ హొటల్ హైదరాబాద్ లో జరిగిన సెవెంత్ ఎడిషన్ ఈపీఎస్ కాన్ఫరెన్స్ బిజినెస్ మీట్ లో వరంగల్ జిల్లా నర్సంపేట నల్లబెల్లి ముద్దుబిడ్డ పెద్ది గణేష్ రెడ్డి, ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బాలాజీ సోలార్ ఎనర్జీస్ ఎంతో ప్రతిష్టాత్మకమైన" రూఫ్ టప్ సోలార్ కంపెనీ ఆఫ్ ది ఇయర్.2024 అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2013లో సంస్థను వరంగల్ లో స్థాపించి గత 11 సంవత్సరాల నుంచి అంచెలంచలుగా ఎదిగి ప్రస్తుతం మూడు బ్రాంచీలు 29 మంది ఎంప్లాయిస్ తో సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ కోటి కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకంలో తెలంగాణలో ప్రథమ స్థానంలో నిలిచిన ఏకైక కంపెనీ తమ కంపెనీ అని అన్నారు. పెద్ది గణేష్ రెడ్డి తన స్వగ్రామం నుంచి 9 మందికి ఉద్యోగ అవకాశం కల్పించారు. హైదరాబాదులో జరిగిన ఈ కార్యక్రమంలో గణేష్ రెడ్డితో పాటు సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సాగర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ లేఅవుట్ నిబంధనలు పాటించాలి

## మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్




**వరంగల్ వాయిస్, తొర్రూర్ :** ప్రతి ఒక్కరూ లేఔట్ నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. శుక్రవారం పలు వార్డులలో తిరుగుతూ సెట్ బ్యాక్ కాని నిర్మాణాలు పరిశీలించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లేఔట్ నిబంధనలు పాటించాలని, ఎవరైతే లేఔట్ కు విరుద్ధంగా నిర్మాణాలు చేపడతారో మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ ఎవరైతే ఆక్రమించి కడతారో అటువంటి వారికి నోటీసు ఇవ్వకుండానే కూల్చివేయడం జరుగుతుందన్నారు. ఎఫ్ టీఎల్ నుంచి 100 మీటర్లు బఫర్ జోన్ నుంచి 100 మీటర్ల వరకు ఎటువంటి ఇంటి నిర్మాణాలు, వాణిజ్య నిర్మాణాలు చేపట్టకూడదన్నారు. ఓపెన్ ప్లాట్లకు సంబంధించిన యజమానులు తమ ప్లాట్లలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఓపెన్ ప్లాట్స్ యజమానులు తమ కాలి ప్లాట్లలో నీరు నిలువ ఉండి చెట్లు పెరిగి దోమలు, ఈగలకు మూలంగా మారాయని, కాబట్టి ప్రజలకు ఇరుగుపొరుగు వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున మీ ప్లాట్ ను చదును చేసుకొని చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. లేకుంటే 2019 మున్సిపల్ చట్టం ప్రకారం మీపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లేఔట్ లేకుండా నిర్మాణం చేపడితే అట్టివారికి పర్మిషన్ కూడా రద్దు చేస్తామన్నారు. ఆన్ లైన్ లో పర్మిషన్ తీసుకొని ఇల్లు నిర్మించుకునేవారు ఐదు ఫీట్ల సెట్ బ్యాక్ తో నిర్మించుకోవాలన్నారు. లేకుంటే మున్సిపాలిటీ సిబ్బందిచే అట్టి నిర్మాణాన్ని కూల్చివేయడం జరుగుతుందన్నారు. రెండో వార్డులో రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్న ఇంటిని అప్పటికప్పుడు వారు ఎత్తిన దర్వాజాను తీసుకొని మున్సిపల్ కార్యాలయంలో వేయమని సిబ్బందిని ఆదేశించారు. లేవుట్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, మున్సిపాలిటీ కార్యాలయంలో లేఅవుట్ కు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, లేఔట్ లో అనుమతి కోసం టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ సెల్ నెంబర్ 7032796623 కు సంప్రదించాలన్నారు. ఎవరివైనా శిథిలావస్థలో ఉన్న ఇండ్లను మున్సిపాలిటీకి సమాచారం అందించినట్లయితే వాటిని మున్సిపాలిటీ కూల్చి వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డు ఆఫీసర్ కిరణ్, సానిటరీ ఇన్ స్పెక్టర్ దేవేందర్, మహేందర్, నాయకులు నల్లపు రాజు, తదితరులు పాల్గొన్నారు.


# పేదల అభ్యున్నతే కొండా దంపతుల లక్ష్యం

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక బస్టాండ్ లో డైరెక్టర్ మధుర శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కొత్త సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొన్నారు. అలాగే హంటర్ రోడ్డులో మాజీ ఎంపీ పసునూరి దయాకర్ డి కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హాజరయ్యారు. అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చున్నారు. కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు.

# డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మురళీధర్ తన బృందంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా రిజిస్ట్రేషన్ ఆక్ట్ ప్రకారం బయోమెడికల్, వేస్ట్ మేనేజ్ మెంట్ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని ఇతర పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ ఆక్ట్ ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా తెలుగు, ఆంగ్ల భాషలలో ధరల పట్టిక బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. డాక్టర్ల వివరాలు, సిబ్బంది వివరాలు ప్రదర్శించాలన్నారు. నిబంధనల ప్రకారం లేని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, డిప్యూటీ ప్రమీల, అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె ప్రసాద్, కేవీ రాజ్ గీత, సబ్ యూనిట్ రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మహిళలకు నైపుణ్య శిక్షణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 19వ డివిజన్ సొసైటీ కాలనీలోని స్వశక్తి భవన్ (కమిటీ హాల్) లో బ్యూటిషన్ అవేర్నెస్ ప్రోగ్రాం ఆరువారాల పాటు విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం ఇండస్ట్రీస్ వీఎస్ రాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ హైదరాబాద్, మా జనని ఉమన్ సోషల్ సర్వీస్ సోసైటీ అధ్యక్షురాలు వడ్డేపల్లి మాధవి చేతుల మీదుగా 31 మంది శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ ప్రదానం చేయడం జరిగింది. అందులో భాగంగా ఆగస్టు 15న ఆటల పోటీ నిర్వహించగా గెలిచిన మహిళలకు నేడు మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా వీఎస్ రాజు మాట్లాడుతూ ఆరు వారాలు బ్యూటిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మీరు మీ కాళ్ల మీద నిలబడి మరో 10 మందికి జీవనోపాధి కల్పించాలని కోరారు. మీకు కావాల్సిన సహాయ సహకారాలు, ముద్ర లోన్స్ తమ వంతుగా పూర్తిస్థాయిలో అందిస్తానని హామీ ఇచ్చారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు

## నగర మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గణేష్ ఉత్సవాలు నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో గణేష్ ఉత్సవాలు నిమజ్జనానికి బల్దియా వ్యాప్తంగా చేయాల్సిన ఏర్పాట్ల పై వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 66 డివిజన్ల వ్యాప్తంగా వినాయక చవితికి చేయాల్సిన ఏర్పాట్లతో పాటు నిమజ్జనానికి కుడా ఏర్పాట్లు చేయాలని వినాయక చవితి పండుగను రాష్ట్ర వ్యాప్తంగా వైభవోపేతంగా నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారని గుర్తు చేశారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందజేయడం పట్ల మేయర్ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రతి సంవత్సరం బల్దియా నేతృత్వంలో అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు గాను బల్దియా పరిధిలోని హనుమకొండ, వరంగల్ లోని 24 నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కట్ట మల్లన్న చెరువు, చిన్న వడ్డపల్లి చెరువు, కోట చెరువు, ఉరుసు గుట్ట చెరువు, బెస్తం చెరువు, పెద్ద చెరువు, అగర్తల చెరువు, బంధం చెరువు, సిద్దేశ్వర గుండం, చల్లా చెరువు గోపాల్ పూర్ చెరువు, భీమారం చెరువు, హసన్ పర్తి పెద్ద చెరువు తదితర చెరువుల్లో ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. గణేష్ విగ్రహాల సునాయాసంగా నిమజ్జన నిమిత్తం 24 క్రేన్ లతో పాటు ప్రత్యేకంగా హైద్రాబాద్ లో ఉపయోగించే విధంగా 2 భారీ క్రేన్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించిన పనుల సంబంధిత అంచనాలు ఏఈలకు గల ప్రాంతాల (నిమజ్జన పాయింట్) వారిగా వెంటనే తయారు చేసి అందజేయాలని, కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని, టౌన్ ప్లానింగ్ అధికారులు నిమజ్జనానికి సంబందించిన రూట్ మ్యాప్ సిద్దం చేసుకొని ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సీహెచ్ రాజేందర్ రెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణా రెడ్డి, రవీందర్, ప్రసన్న రాణీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ రీజియన్ లోని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డుల ప్రదానోత్సవం వరంగల్-1 డిపోలో జరిగింది. నాలుగవ త్రైమాసికంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయ భాను అందజేసి ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది అందరూ కష్టపడి పని చేస్తున్నారని, రాఖీ సందర్భంగా సిబ్బంది అందరూ ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా అన్ని డిపోలలో అన్ని కేటగిరీల ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి బస్సులు నడిపి ప్రయాణికులు అందర్నీ సమర్ధవంతంగా తరలించారని పేర్కొన్నారు. అత్యధిక ఆదాయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించినందుకు ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రావణమాసం ఛాలెంజ్ లో అగ్రగామిగా వరంగల్ రీజియన్ నిలవాలని వరంగల్ రీజియన్ ఉద్యోగులు అదే స్ఫూర్తితో ముందు ముందు కూడా పని చేయాలని కోరారు. ఆర్టీసీకి ప్రయాణికులే ఆస్తి అని, వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ముఖ్యంగా మహాలక్ష్మి పథకం అమలు తర్వాత బస్సులలో ప్రయాణించే మహాలక్ష్ములు అందరితో కూడా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి ఆర్టీసీ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అవార్డు ప్రదానోత్సవంలో ఉద్యోగులకు క్యాష్ అవార్డులు, ప్రశంసా పత్రాలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం(ఓ) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ ఆర్ఎం(ఎం) మాధవరావు, భావు రావు, (వీఎస్ఓ ) కరీంనగర్ జోన్ రవీందర్ విజిలెన్స్ సీఐ, రవీందర్ (ఏఓ), పీఓ తొమ్మిది డిపోల డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# మా మధ్య చక్కని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఉంది



విక్రమ్ నటించిన తాజా చిత్రం 'తంగలాన్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్‌తో వర్కింగ్ గురించి విక్రమ్ స్పందించారు. ఆమె తనకు మంచి మిత్రురాలన్నారు. ఆమె కంటే ఎక్కువగా అభిషేక్ బచ్చన్‌తోనే తనకు మంచి అనుబంధం ఉందని చెప్పారు. తమ కాంబోలో వచ్చిన రెండు చిత్రాల్లోనూ ముగింపు బాధాకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. 'అభిషేక్ బచ్చన్ నాకు క్లోజ్ ఫ్రెండ్. దానివల్ల ఆయన కుటుంబసభ్యులతోనూ నాకు మంచి అనుబంధం ఉంది. ఐశ్వర్యరాయ్ మంచి మిత్రురాలు. ఆమె గొప్ప నటి. మా మధ్య చక్కని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఉంది. సినీప్రియులు దానిని ఆస్వాదిస్తుంటారు. ఇప్పటివరకూ మా కాంబోలో 'రావన్', 'పొన్నియిన్ సెల్వన్' చిత్రాలు వచ్చాయి. ఆయా చిత్రాల్లో మా పాత్రల ప్రేమకథకు సరైన ముగింపు ఉండదు. రెండు చిత్రాల్లోనూ ఆమె వేరే వ్యక్తి భార్యగా కనిపిస్తారు. చివరకు నా పాత్ర మృతి చెందుతుంది. అది ఫ్యాన్స్‌ను బాధకు గురిచేస్తుంది.ఇదే కాంబోలో ఇటీవల వచ్చిన చిత్రం 'పొన్నియిన్ సెల్వన్' చోళుల వైభవం, ఆ సామ్రాజ్య పతనానికి కారణమైన విషయాలను తెలియజేస్తూ దీనిని రూపొందించారు. ఇందులో ఆదిత్య కరికాలన్‌గా విక్రమ్, నందినిగా ఐశ్వర్యరాయ్ నటించారు. ఇద్దరూ ప్రేమించుకున్నప్పటికీ అనివార్య కారణాల వల్ల నందిని మరో వ్యక్తిని పెళ్లాడాల్సి వస్తుంది. ఆదిత్య కరికాలన్ పాత్ర మృతితో ఈ సినిమా ముగుస్తుంది. 'తంగలాన్' విషయానికి వస్తే.. ఆగస్టు 15న ఈ చిత్రం దక్షిణాదిలో విడుదలై మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈనేపథ్యంలోనే శుక్రవారం దీనిని హిందీలో విడుదల చేశారు.





# కొత్త ఎనర్జీతో కల్కి-2 పార్ట్


## మరో ఆరు నెలల్లో షూటింగ్ ప్రారంభిస్తాం

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి'. వైజయంతి మూవీస్ బ్యానర్‌లో వచ్చిన ఈ చిత్రం జూన్ 27న విడుదలై సూపర్‌హిట్ అందుకోవడమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి రికార్డులను సృష్టించింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ ఉందని నాగ్ అశ్విన్ ప్రకటించిన విషయం తెలిసిందే. సీక్వెల్‌ను అయితే ప్రకటించారు కానీ ఎప్పుడు మొదలుపెట్టనున్నారు అనేది మాత్రం వెల్లడించలేదు. అయితే తాజాగా కల్కి 2 సినిమా షూటింగ్‌కు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు నిర్మాతలు స్వప్నదత్, ప్రియాంకదత్‌లు. వీరిద్దరూ.. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో పాల్గొని అక్కడి మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ క్రమంలోనే మూవీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్‌పై నిర్మాత ప్రియంకా దత్ మాట్లాడుతూ.. కల్కి 2 షూటింగ్ మరో ఆరు నెలల్లో మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. ఒక్కసారి మూవీ షూటింగ్ స్టార్ట్ అయితే వరుస అప్‌డేట్‌లను ఇస్తాం అని తెలిపారు. స్వప్నా దత్ మాట్లాడుతూ.. మొదటి పార్ట్ కంటే ఈ మూవీ కోసం ఎక్కువగా ఇంట్రెస్ట్‌గా ఉన్నాం. కల్కి నుంచి చాలా నేర్చుకున్నాం. కొత్త ఎనర్జీతో కల్కి 2ను మొదలుపెట్టబోతున్నాం అంటూ చెప్పుకోచ్చింది.



# రెండు నెలల పాటు భార్యతో

## భార్య కోసం షూటింగ్‌కు సెలవు



యంగ్ హీరో నితిన్ సక్సెస్, ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళు _న్నాడు. చివరిగా నితిన్ మాచర్ల నియోజకవర్గం మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. కమర్షియల్ యాక్షన్ జోనర్ లో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులని నిరాశ పరిచింది. నితిన్ చివరిగా భీష్మ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. అవుట్ అండ్ అవుట్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా ఆ చిత్రం వెంకీ కుడుముల దర్శకత్వంలో వచ్చింది. మరల ఇప్పుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్ రాబిన్ హుడ్ అనే మూవీ చేస్తున్నాడు. ఇది కూడా కామెడీ అండ్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ గానే ఉండబోతోంది. శ్రీలీల ఈ చిత్రంలో నితిన్ కి జోడీగా నటిస్తోంది. దీంతో పాటుగా దిల్ రాజు బ్యానర్ లో వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తమ్ముడు మూవీ నితిన్ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. మారేడుమిల్లిలో కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారంట. కాంతారా ఫేమ్ సప్తమి గౌడ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉంటే నితిన్ ఇప్పుడు ఈ సినిమాల షూటింగ్స్ నుంచి రెండు నెలలు బ్రేక్ తీసుకోవాలని అనుకుంటున్నారంట. నితిన్ 2020లో షాలిని కందుకూరిని వివాహం చేసుకున్నారు. ఇద్దరిది ప్రేమ వివాహం. ఇద్దరు కూడా ప్రస్తుతం హ్యాపీ లైఫ్ లీడ్ చేస్తున్నారు. కొంతకాలం క్రితం షాలిని గర్భవతి అయ్యిందంట. ఆమెకి సెప్టెంబర్ లో డెలివరీ డేట్ ఇచ్చారంట. దీంతో రెండు నెలల పాటు భార్యతో స్పెండ్ చేసేందుకు నితిన్ షూటింగ్స్ కి బ్రేక్ ఇవ్వాలని అనుకుంటున్నారంట. రాబిన్ హుడ్ సినిమాని డిసెంబర్ 20న రిలీజ్ చేస్తున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. తమ్ముడు మూవీని కూడా వీలైనంత వేగంగా ప్రేక్షకుల ముందుకి తీసుకురావాలని అనుకుంటున్నారు. మరి రెండు నెలల పాటు షూటింగ్స్ కి నితిన్ బ్రేక్ ఇస్తే అనుకున్న ప్రకారం వాటిని రిలీజ్ చేయడం కుదురుతుందా అనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. తమ్ముడు సినిమా షూటింగ్ ఆల్ మోస్ట్ చివరి దశకి వచ్చేసిందని టాక్ వినిపిస్తోంది. రాబిన్ హుడ్ మూవీని ఈ ఏడాదిలో రిలీజ్ చేయడం కష్టం కావచ్చేమో అనే ప్రచారం నడుస్తోంది. డిసెంబర్ లో దిల్ రాజు ప్రొడక్షన్ నుంచి గేమ్ చేంజర్ ప్రేక్షకుల ముందుకి రానున్న నేపథ్యంలో తమ్ముడు చిత్రాన్ని వచ్చే ఏడాదిలోనే ప్లాన్ చేసే ఛాన్స్ ఉందని టాలీవుడ్ వర్గాలలో వినిపిస్తోంది.



# కొత్తగా ఉంటుంది. ఎంజాయ్ చేస్తారు

శ్రీసింహా హీరోగా రానున్న చిత్రం 'మత్తు వదలరా 2' రితేశ్ రానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో ఫరియా అబ్దుల్లా కీలక పాత్రలో కనిపించనున్నారు. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈసందర్భంగా మీడియాతో మూవీ టీమ్ ముచ్చటించింది. 'నేను వర్క్ చేసిన టీమ్‌లలో ఇది బెస్ట్. షూటింగ్ చాలా సరదగా జరిగింది. ఈ సినిమా కోసం నేను ఓ పాట రాశాను. దాన్ని నేనే పాడి కొరియోగ్రఫీ చేశాను. కొత్తగా ఉంటుంది. ఎంజాయ్ చేస్తారు' అని ఫరియా అన్నారు. 'మత్తు వదలరా'తో నేను ఇండస్ట్రీకి వచ్చాను. 5 ఏళ్ల తర్వాత దాని సీక్వెల్‌కు వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సినిమాలు తక్కువగా వస్తుంటాయి. ఫస్ట్ పార్ట్‌కు థియేటర్‌లోనే కాకుండా ఓటీటీలోనూ మంచి ఆదరణ లభించింది. దీని సీక్వెల్‌ను అలానే ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని కాలభైరవ చెప్పారు. మొదటిభాగం అంచనాలకు మించి విజయం సాధించిందని శ్రీసింహా ఆనందం వ్యక్తంచేశారు.

# హాస్టళ్లు మారేనా..

## ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనా..?

## కలెక్టర్ వసతి గృహాల తనిఖీతో హల్ చల్



**వరంగల్ వాయిస్, కాటారం :** తల్లి ఒడిని మరిపించేలా.. గోరుముద్దలతో మురిపించేలా రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాలను తీర్చి దిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రతి విద్యార్థికి బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ చేసింది. ఆయా జిల్లాల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల గురుకులాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు భుజించే ఆహార పదార్థాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా కలెక్టర్లు స్వయంగా విద్యార్థులు తినే భోజనం, ఇతర ఆహార పదార్థాలను తినాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదేవిధంగా నెలలో ఒక వసతి గృహంలో రాత్రి బస చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తన ముద్ర వేస్తున్నారు. దైనందిన పర్యటనలో తప్పనిసరిగా విద్యార్థుల వసతి గృహాలను, ప్రజారోగ్యాన్ని పరిరక్షించే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సలహాలు, సూచలను ఇస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలు, కేజీబీవీ, మోడల్ స్కూలు తదితర పాఠశాలలు, గురుకులాల్లో మెనూ ప్రకారం వంటలు చేసి విద్యార్థులకు వడ్డిస్తున్నారా? లేదా? అని ఆరా తీస్తున్నారు. ప్రజారోగ్యం పట్ల శ్రద్ధ ఏమేరకు తీసుకుంటున్నారు అన్న వివరాలను ఇటు విద్యార్థులను, అటు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. తాజాగా కలెక్టర్ రాహుల్ శర్మ కాటారంలో కేజీబీవీ, ఎస్టీ బాలికల గురుకులాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అలాగే ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించారు. ఇదిలా ఉండగా శుక్రవారం నాడు మహాదేవపూర్ లో సామాజిక ఆరోగ్య కేంద్రంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి , విద్యార్థుల విద్యా ప్రమాణాలతో పాటు వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాల్లోని తాసిల్దార్లతో కూడిన మండల యంత్రాంగం సైతం తరచుగా హాస్టళ్లను, హాస్పిటలల్లో తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. తనిఖీలలో అధికారులు సూచించిన లోటుపాట్లను సవరించుకోవాలని, లేని ఎడల శాఖా పరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు నివసించే హాస్టల్లో ఇది.. అది.. అని తేడా లేకుండా అన్నింట కరెంటు సదుపాయాలు సక్రమంగా ఉండాలని, తాగునీరు, స్నానాల గదులు, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, లేనిచో సంబంధిత అధికారులపై వేటు వేయక తప్పదని కలెక్టర్ హుకుం జారీ చేశారు. అలాగే బాలికలు తమ కౌమార దశలో కలిగే మార్పులను మహిళా టీచర్లు గమనించి వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే బాలికల తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యం వివరాలను విశధీకరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ నొక్కి వక్కాణించారు. విద్యార్థుల ఆహారపు అలవాట్లతో పాటు నడవడికలను తల్లిదండ్రులు, పోషకులు నిత్యం పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఇటీవలి కాలంగా విద్యార్థులు మత్తు పదార్థాలు, మద్యానికి బానిసలు అవుతున్నారని గణాంకాలు చెబుతున్న విషయాలను అధికార యంత్రాంగం నిశితంగా పరిశీలించాల్సి ఉందన్నారు. చదువుతోపాటు సంస్కారాన్ని నేర్పి బాల, బాలికలను నిజమైన భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించే ఆరోగ్య సిబ్బంది, డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ శర్మ చెప్పడం కోసం మెరుపు!.





### అధికారులతో సమీక్ష..

ప్రజారోగ్య పరిరక్షణ చర్యలు, వసతి గృహాల్లో సోలార్, ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, మహిళాశక్తి తదితర అంశాలపై పంచాయతిరాజ్, విద్యా, డీఆర్డీఏ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీవోలు, గిరిజన సంక్షేమ, టీజీఈ డబ్ల్యూఐడీసీ, ఆర్ డబ్ల్యూఎస్, డీపీఎం, ఏపీఎంలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య సమస్యలు, సీజనల్ వ్యాధులపై తక్షణం స్పందించాలని సూచించారు. డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు ప్రబలకుండా మండల ప్రత్యేక అధికారులు వైద్య సేవలు పర్యవేక్షణ చేయాలన్నారు. టి హబ్ ద్వారా వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, వైద్య పరీక్షల రిపోర్టుల ఆధారంగా తక్షణమే వైద్య సేవలు అందించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, అన్ని శాఖల వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. తనిఖీ సమయంలో గోప్యత పాటించాలని స్పష్టం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరిగిన పనులకు ఎంబీ ఆధారంగా బిల్లులు చెల్లింపులకు నిధులు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో 265 పాఠశాలల్లో పనులు చేపట్టగా 182 పాఠశాలల్లో మొత్తం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 83 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కలెక్టరేట్ లో వారం రోజుల్లో మహిళా శక్తి కాంటీన్ ఏర్పాటు చేయాలని డీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. చెల్పూర్ లో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లు లేని కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందని తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణం కూడా చేపట్టాలని సూచించారు.

# డివిజన్ సమస్యలపై గళమెత్తిన కార్పొరేటర్

## బల్దియా ఎదుట ధర్నా

## అధికారులు నిర్లక్ష్యం వీడాలని డిమాండ్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** డివిజన్ లో రోజురోజుకూ పేరుకుపోతున్న సమస్యలపై కార్పొరేటర్ గళమెత్తారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరును నిరసిస్తూ ఏకంగా బల్దియా కార్యాలయం ఎదుటే ధర్నా నిర్వహించారు. సమస్యల పరిష్కారానికి మేయర్, కమిషనర్ చొరువ చూపాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు 13 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కమిషనర్ రాజేందర్ రెడ్డికి అందజేశారు. డివిజన్ లోని ప్రజలకు మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి పనులను అధికారులు చేపట్టనట్లయితే మళ్లీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతానంటూ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి హెచ్చరించారు. డివిజన్ సమస్యలు పరిష్కరించాలంటూ శుక్రవారం రాజకీయాలకతీతంగా మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట ప్రజా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మరుపల్ల రవి మాట్లాడుతూ మేయర్, కమిషనర్, అధికారుల నిర్లక్ష్యంతోనే డివిజన్ లో అభివృద్ధి పనులు అటకెక్కాయని ఆరోపించారు. వారి వైఖరి మారాలని ఆయన కోరారు. ఏ ఒక్క అధికారి తాను చేసే పనులపై శ్రద్ధ చూపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం కానా రావడం లేదన్నారు. డివిజన్ లో పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు వస్తున్నప్పటికీ కొంత మంది అధికారులు పనులు చేయించేందుకు సిద్ధంగా లేరన్నారు. బాక్స్ డ్రైన్ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు సంవత్సరన్నర కాలంగా మార్కింగ్ ఇవ్వనందులనే స్మశాన వాటిక మునిగిపోతుందన్నారు. పేరుగొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లు ఉంది మహానగరపాలక సంస్థ పరిస్థితి అన్నారు. మట్టి రోడ్లు ఎగుడుదిగుడుగా దర్శనమిస్తున్నాయని, శ్మశానవాటికలు అధ్వానంగా ఉన్నాయని, పైప్ లైన్లు, కరెంటు స్తంభాలు లేక చీకట్లో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. డ్రైనేజీలు లేక ఇండ్లలోకి మురుగు నీరు వస్తుందని కార్పొరేటర్ మరుపల్ల రవి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలని మేయర్, కమిషనర్ వెంటనే చొరవ చూపాలని నినాదాలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ మహానగరపాలక సంస్థ కమిషనర్ అందుబాటులో లేనందున అడిషనల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి గారికి 13 డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పూజారి విజయ్, ఆవుల శ్రీకాంత్, కూరపాటి రాజన్ బాబు, ఆవునూరి ఐలేశం, అవునూరి నాగరాజు, శ్రీపాద హరిప్రసాద్, మదూరి సుధాకర్, అన్న శ్రీనివాస్, పసునూరి రాజు, పుష్పలత, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, శెట్టి మోహన్, గజ్జి సాంబయ్య, సాదుల రంజిత్, ఎండి వహీదా, కళ్యాణపు వెంకటేశ్వర్లు, చీర రమేష్, అనుమాండ్ల శ్రీనివాస్, మునిరుద్దీన్, బౌరి శెట్టి సదానందం, వెంగళ రాజనర్సు, మంద నవీన్, టంటం నరసింహ, వేల్పుగొండ నర్సింగం, పేర్న రవి, లక్క నరసింగం, బొల్లం యాకయ్య, దార్ల రాజేశ్వరరావు, బాసిత్ కర్ సాయి కృష్ణ, ఆకుతోట శ్రీకాంత్, మెంతుల శంకర్, ఐల మహేష్, మోహన్ నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర దుకాణంలో చోరీ

## లాకర్ పగులగొట్టి రూ.3.40లక్షల అపహరణ

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కాసం ఫ్యాషన్స్ వస్త్ర దుకాణంలో గురువారం రాత్రి దొంగలు పడ్డారు. వస్త్ర దుకాణానికి ఆనుకొని ఉన్న ఇంటి నుంచి పై భాగానికి చేరుకున్న దొంగలు గేట్ చువ్వలను గడ్డ పారతో తొలగించి లోనికి ప్రవేశించారు. దుకాణంలోని ఇనుప లాకర్ కు గ్యాస్ కట్టర్ తో రధ్రం చేసి అందులో ఉన్న రూ. 3. 40లక్షల నగదు దోచుకెళ్లారు. చోరీ ఆనవాళ్లను గుర్తు పట్టకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను ధ్వంసం చేయడంతోపాటు హార్డ్ డిస్క్ ను అపహరించుకెళ్ళారు. వస్త్ర దుకాణం యజమాని శుక్రవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ పరిసరాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలను రప్పించి ఆధారాలు సేకరించారు. అయితే దుకాణ యాజమాన్యం అంత పెద్ద మొత్తంలో నగదును లాకర్ లలో ఎందుకు నిల్వ చేశారనే కోణంలోకూడా పోలీసులు కూపీ లాగుతున్నారు.










EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com